# శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్  ఆఫీసు , ములుగు (వి &మం.), సిద్దిపేట్ జిల్లా – 502279, తెలంగాణ

## రాష్ట్ర రైతాంగనికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

12-02-2026 నుండి 18-02-2026

### గత రెండు రోజుల వాతావరణ పరిస్థితులు

- గత 2 రోజులు: రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 32°C – 36°C మధ్య నమోదయ్యాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు 18°C – 22°C మధ్య నమోదయ్యాయి.

### తదుపరి ఐదు రోజుల వాతావరణ సూచన

- పగటి ఉష్ణోగ్రత: 32°C – 36°C
- రాత్రి ఉష్ణోగ్రత: 18°C – 20°C (రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుదల సూచన)
- వర్షపాతం: లేదు / స్వల్పంగా
- సంబంధిత ఆర్ద్రత (Relative humidity): ఉదయం సమయంలో మోస్తరు, మధ్యాహ్నం సమయంలో తక్కువ
- గాలి వేగం: స్వల్ప నుండి మోస్తరు

ప్రస్తుతం ఉన్న వెచ్చని పగళ్ళు మరియు చల్లటి రాత్రులు చాలా కూరగాయల పంటలలో వృద్ధి దశకు అనుకూలంగా ఉన్నాయి. అయితే, ముఖ్యంగా నీటిపారుదల ఉన్న పొలాల్లో చీడపీడలు మరియు ప్రారంభ దశ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

### వాతావరణ ఆధారిత కూరగాయల పంటల సూచనలు:

- సాధారణ నిర్వహణ & నర్సరీ

  * ముఖ్యంగా ఆకుకూరలు వంటి ఉపరితల వేర్లు కలిగిన పంటలకు నేల తేమ నిల్వ ఉండేందుకు తక్కువ మోతాదులో తరచుగా నీటిపారుదల చేయాలి.

  * నీరు నిల్వ కాకుండా సరైన డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి, తద్వారా వేరుజబ్బులు నివారించవచ్చు.

  * తేమను నిల్వ ఉంచడానికి మరియు కలుపు మొక్కలను నియంత్రించడానికి మల్చింగ్ (ఆర్గానిక్ లేదా ప్లాస్టిక్) ఉపయోగించాలి.

  * పెరుగుతున్న పంటలలో కలుపు తొలగింపు మరియు మట్టిని మొక్కల చుట్టూ ఎత్తుగా చేయడం (earthing up) వంటి మధ్యంతర పనులు చేయాలి.

- చీడపీడలు & వ్యాధి నిర్వహణ

  * పేనుబంక (ఆఫిడ్స్) (టమాట, బీన్స్, క్యాబేజీ, కాలీఫ్లవర్, చామగడ్డ)

  Fipronil 5% SC @ 2 మి.లీ/లీ లేదా Imidacloprid @ 0.3 మి.లీ/లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

* కాయతొలుచు పురుగు

Flubendiamide + Thiacloprid @ 0.5 మి.లీ/లీ లేదా Emamectin benzoate + Fipronil @ 1.2 మి.లీ/లీ పిచికారీ చేయాలి.

* నల్ల తామర పురుగులు (మిర్చి, ఉల్లిపాయ)

ఎకరాకు 20 నీలం రంగు జిగురు అట్టలు (స్టిక్కీ ట్రాప్స్) ఏర్పాటు చేయాలి. Beauveria bassiana @ 5 గ్రా/లీ లేదా Spinetoram @ 1.0 మి.లీ/లీ పిచికారీ చేయాలి.

* తెల్ల దోమ (టమాట, బెండకాయ, వంకాయ)

ఎకరాకు 20 పసుపు రంగు జిగురు అట్టలు (స్టిక్కీ ట్రాప్స్) ఏర్పాటు చేయాలి. Imidacloprid @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి.

* లీఫ్ మైనర్ (టమాట)

Spinosad 45 SC @ 0.3 మి.లీ/లీ లేదా Emamectin benzoate 5 SG @ 0.4 గ్రా/లీ పిచికారీ చేయాలి.

* సర్కోస్పోరా / ఆల్టేర్నరియా ఆకు మచ్చ తెగులు (Cercospora / Alternaria) (కూరగాయలు)

Carbendazim + Mancozeb @ 2 గ్రా/లీ లేదా Hexaconazole @ 1 మి.లీ/లీ పిచికారీ చేయాలి.

* బూడిద తెగులు (తీగ జాతి, బెండకాయ, బరానీలు)

Azoxystrobin @ 1.5 గ్రా/లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

* తుప్పు తెగులు (బీన్స్)

Hexaconazole 5 EC @ 1 మి.లీ/లీ లేదా Tebuconazole 25 EC @ 1 మి.లీ/లీ పిచికారీ చేయాలి.

* మొసాయిక్ వ్యాధి (కూర దోస మరియుతీగ జాతి కూరగాయలు)

వైరస్ తెగుళ్లు వ్యాప్తి చేసే కీటకాల నియంత్రణ కోసం Imidacloprid 17.8 SL @ 0.3 మి.లీ/లీ లేదా Acetamiprid 20 SP @ 0.3 గ్రా/లీ లేదా Dimethoate 30 EC @ 1 మి.లీ/లీ పిచికారీ చేయాలి.

- మిర్చి - పూతదశలో మిర్చి పంటకు త్రిప్స్, మైట్స్ మరియు వైరస్ వ్యాప్తి ప్రమాదం ఎక్కువగా ఉండి పువ్వులు రాలి పోవచ్చు. అందువల్ల రైతులు సాయంత్రం వేళల్లో స్పినెటోరామ్ 11.7% ఎస్‌సి @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ 45% ఎస్‌సి @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి; పువ్వుల నిలుపుదల మరియు మంచి కాయల కాయటానికి 13:0:45 @ 5 గ్రా/లీతో పాటు బోరిక్ ఆమ్లం @ 1 గ్రా/లీని విడిగా పిచికారీ చేయాలి. నేలలో తేమ సమంగా ఉండేలా చూసి, అధిక నత్రజని ఎరువులు నివారించి, వైరస్ లక్షణాలున్న మొక్కలను వెంటనే తొలగించాలి.

పండ్లు

- **మామిడి** - పూత పూర్తిగా విచ్చుకొని, నల్లపూత దశ లేదా గుండు సూది పరిమాణం వచ్చిన తరువాత నీరు అందించడం ప్రారంభించాలి, 4 లేదా 6 డ్రిప్పర్లను కాండానికి 1.5 మీ. దూరంలో ఉంచి రోజుకు 2 గంటల పాటు నీరు అందించాలి.10 సంవత్సరాల వయసు గల ప్రతి చెట్టుకు సిఫారసు చేసిన మోతాదులో 1/3 వంతు ఎరువులను వేయాలి (500 గ్రా యూరియా + 2000 గ్రా ఎస్ఎస్పి (SSP) + 500 గ్రా పొటాషియం) వేయాలి. బూడిద తెగులును నియంత్రించడానికి హెక్సకొనజోల్ @ 1 మి.లీ/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి ల్యాంబ్డా సైహలోత్రిన్ @ 0.5 మి.లీ/లీ లేదా థయామిథాక్సామ్ @ 0.5 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- **జామ** - టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు మరియు కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **నిమ్మ మరియు బత్తాయి** - నేల తేమను బట్టి ప్రతి 7–10 రోజులకోసారి నీటిపారుదల ఇవ్వాలి. ఇది తేమ లోపం మరియు పండ్లు రాలిపోవడాన్ని నివారిస్తుంది. త్రిప్స్, ఆఫిడ్స్ మరియు మైట్స్ నియంత్రణకు ముందస్తు చర్యగా వేప నూనె@ 3 మి.లీ/లీటర్ పిచికారీ చేయాలి.

ఔషధ మరియు సుగంధ మొక్కలు

- పసుపు
  - పసుపు ఆకులు పసుపు రంగుకు మారడం ఒకవైపుకు వాలి పోవడం, వంటి లక్షణాలను గమనించి కోత మొదలు పెట్టాలి. నేల పై భాగాలను పొలానికి దగ్గరగా కత్తిరించాలి. కోతకు 1 లేదా 2 రోజుల ముందు తేలిక పాటి నీటి పారుదల ఇవ్వాలి.
  - పసుపును కోసిన తర్వాత పసుపు దుంపలకు అంటి ఉన్న మట్టిని తొలగించి శుభ్రపరచాలి. పంట కోత సమయంలో కొమ్ములకు ఏవిధమైన దెబ్బతగలకుండా జాగ్రత్త పడాలి. శుభ్రపరచిన తల్లి, పిల్ల దుంపలను వేరు చేయాలి. వీటితో పాటు దుంప పుచ్చు/కుళ్ళు ఆశించిన దుంపలు, కొమ్ములు కూడా వేరుచేయాలి.
  - తవ్విన 2-3 రోజుల్లోపల ఉడికించాలి. దీని వల్ల మంచి నాణ్యతతో పాటు రికవరీ అధికంగా ఉంటుంది. ఆలస్యంగా ఉడకబెట్టడం వల్ల రికవరీతో పాటు నాణ్యత తగ్గుతుంది. ఉడక బెట్టేటప్పుడు దుంపలను, కొమ్ములను వేరుగా ఉడక బెట్టాలి.

- ఉడక బెట్టిన పసుపును చదునైన, శుభ్రమైన నేల లేదా టార్పాలిన్ లేదా సిమెంట్ ప్లాట్ ఫామ్ ల పై కుప్పగా పోయాలి. 24 గంటలతర్వాత 2, 3 అంగుళాల మందం ఉండేలా పరచాలి.
- ఎండిన పసుపు కొమ్ములు పైనున్న ముడుతలు, పొలుసులు, చిన్నవేర్లు వంటివి తొలగించి ఆకర్షణీయంగా మెరుగు పరిస్తే మార్కెట్లో మంచి ధర లభిస్తుంది.

- ఆయిల్ పామ్ – ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో తగిన తేమను కాపాడేందుకు ప్రతి రోజూ ఒక్కో మొక్కకు సుమారు 160–200 లీటర్ల నీరు అందిస్తూ క్రమబద్ధమైన సేద్యం నిర్వహించాలి. ఫిబ్రవరి నెలలో ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమవుతుంది. పాదులలో మల్చింగ్ లేదా జనుము మొక్కలను పాదు చుట్టూ మూడు వరుసలు నాటుట వలన మొక్కలను వేడిగాలి నుండి కాపాడవచ్చు. జనుము పూత దశకు రాగానే జనుమును ముక్కలుగా కోసి పాదులో వేసుకోవాలి. ఆయిల్ పామ్ కర్మాగారం నుంచి సేకరించిన ఖాళీ గెలలు శ్రేడ్డడ్ ఫైబర్తో మల్చింగ్ చేయడం వల్ల 16-17% గెలలు దిగుబడి పెరుగుతుంది. ఎదిగిన తోటల్లో ప్రతి నెలా ఒక ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డి.ఏ.పి., 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పోటాష్‌ను బిందు/తుంపర సేద్యం ద్వారా అందిస్తూ ఫర్టిగేషన్ కొనసాగించాలి. పండిన గెలలను నిర్ణీత వ్యవధుల్లో కోయడం కొనసాగిస్తూ మొత్తం తోటలో శుభ్రత మరియు పరిశుభ్రతను పాటించాలి.

పూలు

- బంతి - బంతిలో ఆరోగ్యంగా ఎదిగిన నారును ప్రధానపొలంలో 60 * 40 సెంటీ మీటర్ల దూరంలో నాటుకోవాలి. ప్రధాన పొలం తయారు చేసుకునే సమయంలో సేంద్రియ ఎరువులతో పాటు సిఫార్సు చేసిన ఎరువుల మోతాదు (RDF 36:36:30 kg/ac) ప్రకారం ముప్పావు శాతం భాస్వరం పావు శాతం చొప్పున నత్రజని మరియు పొటాషియం ఎరువులను ఆఖరు దిక్కులోవేయాలి.
- సన్నజాజులు - సన్నజాజులలో కత్తిరింపులు అయిన తర్వాత తగిన మోతాదులో ఎరువులను వేయించి నీటి తడులను ఇవ్వాలి
- గ్లాడియోలస్ - గ్లాడియోలస్ పూలబరువుకి మొక్క ఒరిగిపోకుండా మొక్క మొదళ్లలో మట్టిని ఎగదోసి మరియు కర్రతో ఊతం అందిచాలి. పూత దశలో సూక్ష్మధాతువుల పిచ్చికారి @4 ml/l చేయాలి.
- గులాబిలో పొడరీ మరియు డౌనీ బూజు - శీతాకాలంలో పొడరీ బూజు నివారణకు వారానికి ఒక సారి నీటిలో కరిగే గంధకం 3 గ్రా /లీ లేదా ,థియోవిట్ 2 గ్రా/లీటరు లేదా బావిస్టిన్ 1 గ్రా/లీటరు నీటిలో కలిపి పిచికారీచేయండి. డౌనీ బూజు నివారణకు ఫోసోటైల్ ఎఎల్ లేదా మెటలాక్సీ MZ @2 g/l పిచికారీ చేయండి.